APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక
Voice of Truth

విలేకరులు కావలెను
స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు
కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి, వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు మండల రిపోర్టర్స్ కావలెను.
స్ఫూర్తి పత్రిక Voice of Truth
గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.
ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు. కొత్త వారికి అవకాశం కలదు.
ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.

ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక : 199 | పేజీలు : 04 వెల రూ. 2/- | మంగళవారం 08-09-2026
PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 199 | PAGES : 04 PRICE : 2 | TUESDAY 08 SEPTEMBER 2026

## ఛిద్రమైన కలలను నిలబెట్టగలరా?

- బిహార్‌లో విద్యా రంగంలో సమస్యల పరిష్కారం కోసం నిరసన చేపట్టిన విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి చేయడం, తుపాకులతో కాల్పులు జరపడం పట్ల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తంచేశారు.
- విరిగిన ఎముకలను సరిచేయవచ్చు గానీ చెదిరిపోయిన విద్యార్థుల కలలను పునరుద్ధరించగలరా? అని ప్రధాని మోదీ, బిహార్ సీఎం సామ్రాట్‌లను ప్రశ్నించారు.



వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లడంతో మహారాష్ట్రలో వేలాది మంది విద్యార్థులు మిగతా 2లో

## 2029 నాటికి డ్రగ్స్ రహిత భారత్

- దేశవ్యాప్తంగా సమన్వయ వ్యూహం
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడి
- డ్రగ్స్ రహిత యువశక్తితోనే 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్య సాధన సాధ్యమని ప్రధాని విశ్వసిస్తున్నట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు.




పణజి: డ్రగ్స్ రహిత యువశక్తితోనే 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్య సాధన సాధ్యమని ప్రధాని విశ్వసిస్తున్నట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. మిగతా 2లో

### వేల కోట్లు కొల్లగొడుతున్న పొంగులేటిని వెంటనే తొలగించాలి



- 22ఏ పేరుతో సాగుతున్న భూదందా వెనుక పొంగులేటి ఉన్నారన్న ఏలేటి మహేశ్వర్ రెడ్డి
- భూ కుంభకోణంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్
- రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా అమలు కావడం లేదని మండిపాటు

రాష్ట్రంలో సెక్షన్ 22ఏ నిషిద్ధ భూముల పేరుతో సాగుతున్న భారీ భూదందా వెనుక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హస్తముందని, ఈ అక్రమాల ద్వారా ఆయన వేల కోట్ల రూపాయలు వెనకేస్తున్నారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. శాసనసభ సమావేశాల ప్రారంభం సందర్భంగా గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద మిగతా 2లో

## రైతుల కోసం జీవితాన్ని ధారపోశారు

**తెలంగాణలో కోటి ఓట్ల తొలగింపునకు కుట్ర: సీఎం రేవంత్ రెడ్డి**

- స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. కేసీఆర్ క్షమాపణ చెప్పాలని అసెంబ్లీలో సీఎం రేవంత్ డిమాండ్
- తాతా మధు వ్యాఖ్యలపై సీఎం ఆగ్రహం
- ఎమ్మెల్సీని డిస్మిస్ చేయాలని మండలి చైర్మన్ ను కోరిన వైనం
- స్పీకర్‌ను గౌరవించడం సభా సంప్రదాయమని వ్యాఖ్య
- బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర ఆరోపణలు
- బీజేపీ వ్యతిరేక ఓట్లపై ప్రత్యేక నిఘా ఉందని ఆరోపణ
- కొడంగల్‌లో 81 వేల ఓట్లు అనామలీస్ జాబితాలో ఉన్నాయని వెల్లడి
- 2029లో మోదీ ఓటమికి పునాది అన్న సీఎం
- పేదలు, గిరిజనుల ఓట్లపైనా కుట్ర జరుగుతోందని ఆరోపణ
- లౌకిక శక్తులు ఏకం కావాలని రేవంత్ పిలుపు
- సమస్యలపై అవగాహన, సంస్కారవంతంగా అంశాలను లేవనెత్తడంలో రైతు నాయకుడు సారంపల్లి మల్లారెడ్డికి సాటి లేరని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు.
- కౌలు రైతుల సమస్య, పంటలకు గిట్టుబాటు ధర కోసం ఆయన ఎంతో పోరాడారన్నారు.



సమస్యలపై అవగాహన, సంస్కారవంతంగా అంశాలను లేవనెత్తడంలో రైతు నాయకుడు సారంపల్లి మల్లారెడ్డికి సాటి లేరని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు.కౌలు రైతుల సమస్య, పంటలకు గిట్టుబాటు ధర కోసం ఆయన ఎంతో పోరాడారన్నారు. భూమి సారం నుంచి పంట తీసేవరకు సమస్యను పూర్తిగా అర్థం చేసుకున్న ఎన్‌సైక్లోపీడియా సారంపల్లి.. ఆయన రాసిన పుస్తకాలు, లేవనెత్తిన అంశాలను దృష్టిలో పెట్టుకుని రైతాంగ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని చెప్పారు. రవీంద్రభారతిలో సోమవారం జరిగిన సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభలో ఆయన ప్రసంగించారు. తొలుత ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. సారంపల్లి అంటే వ్యక్తిగతంగా తనకు ఎంతో అభిమానం అని, భూమి లేని నిరుపేదలకు కనీస కూలి ఉండాలని కమ్యూనిస్టులు కొట్లాడితే కనీస వేతన చట్టం తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. దున్నేవాడికి భూమి కోసం కమ్యూనిస్టులు పోరాడారంటూ మిగతా 2లో

### పేపర్‌మిల్లు నుంచి పెనాల్టీలు ఎలా వసూలు చేయాలో

## డిప్యూటీ సీఎంకు తెలుసు



- పేపర్‌మిల్లు నుంచి పెనాల్టీలు, పన్నులు ఎలా వసూలో చేయాలో సంబంధిత మంత్రి, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు బాగా తెలుసునని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.
- రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బలపడాలన్నదే బీజేపీ అజెండా అని చెప్పారు.
- కూటమి పార్టీలకు సీట్ల కేటాయింపులో ఫార్ములా అనేది లేదని, సమన్వయంతో సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు.

పేపర్‌మిల్లు నుంచి పెనాల్టీలు, పన్నులు ఎలా వసూలో చేయాలో సంబంధిత మంత్రి, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు బాగా తెలుసునని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. రాజమహేంద్రవరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మిగతా 2లో

## పార్టీ అప్పగించిన పనులను తప్పనిసరిగా పూర్తి చేయాల్సిందే

**ఆ పనులను తప్పనిసరిగా పూర్తి చేయాల్సిందే**

- మై-టీడీపీ యాప్‌లో పార్టీ కార్యక్రమాల వివరాలను అప్‌డేట్ చేస్తున్నాం
- పార్టీయే సుప్రీం అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు.
- పార్టీ పదవుల్లో ఉన్న వారిని మంత్రులైనా.. ఎమ్మెల్యేలైనా గౌరవించాల్సిందేనని ఆదేశించారు.



పార్టీయే సుప్రీం అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు. పార్టీ పదవుల్లో ఉన్న వారిని మంత్రులైనా.. ఎమ్మెల్యేలైనా గౌరవించాల్సిందేనని ఆదేశించారు. తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యేలకు మిగతా 2లో

### మహిళా ఎమ్మెల్యే చీర లాగిన వాళ్లను వదిలిపెట్టం



ఇది శాసన సభనా.. లేక కౌరవ సభనా? మహిళా ఎమ్మెల్యేల చీరెలు లాగిన వారిని వదిలిపెట్టం

బీఆర్ఎస్ సభ్యులు సభలోకి రాకుండా అడ్డుకోవాలనే కుట్రతో రేవంత్ ప్రభుత్వం ఉందన్న హరీశ్ రావు

శాసనసభ చరిత్రలో ఈరోజు ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందని వ్యాఖ్య

శాసనసభ కౌరవసభలా మారిందని విమర్శ


తెలంగాణ శాసనసభ సమావేశాల వేళ తమ పార్టీ ప్రజాప్రతినిధులపై మిగతా 2లో

### అమరావతిపై నాకు అభ్యంతరం లేదు..

## మా పార్టీ సీఎం అభ్యర్థి నేను కాదు

**పార్టీ పెడతా.. కానీ సీఎం నేను అవ్వను**

- ఇష్టమున్నా లేకున్నా అమరావతిని రాజధానిగా అంగీకరించాల్సిందేనన్న విజయసాయి
- రెడ్డి, కమ్మ సామాజికవర్గాల వారే సీఎంలుగా ఉండాలా అని ప్రశ్న
- తమ పార్టీలో 66 శాతం ప్రాధాన్యత యువతకే ఇస్తానని వెల్లడి



"అమరావతిని రాజధానిగా ఒప్పుకోవడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు.. మనకు ఇష్టమున్నా లేకున్నా అమరావతిని రాష్ట్ర రాజధానిగా అంగీకరించి తీరాల్సిందే" అని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సరికొత్త మిగతా 2లో

### 'స్థానిక ఎన్నికలు.. కూటమి మోసాలు ప్రజలకు తెలియాలి'



- ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని తిరుపతి, చిత్తూరు జిల్లాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి పిలుపునిచ్చారు.
- ప్రతి నియోజకవర్గం సమన్వయకర్త ఆయా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటన చేయాలన్నారు.

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని తిరుపతి, చిత్తూరు జిల్లాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిగతా 2లో

### వైసీపీది ఉగ్రవాదుల తరహా రాజకీయం..

## ఫ్యాక్ట్‌తో కౌంటర్ ఇవ్వండి

**ఎన్టీఆర్ భవన్‌లో తొలిసారిగా లీడర్‌షిప్ కాంక్లేవ్..**

- రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరందించి తెలుగు తల్లికి జలహారతి పడతామన్న సీఎం
- 'వాటర్ మ్యాన్'గా ఎకనామిక్ టైమ్స్ కథనంపై హర్షం
- సీఎంకు నేతల స్టాండింగ్ ఒవేషన్
- వైసీపీ ఫేక్ ప్రచారాన్ని ఫ్యాక్ట్‌తో తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- కష్టకాలంలో అండగా నిలిచిన కార్యకర్తలకు సముచిత గౌరవమని హామీ
- టీడీపీ లీడర్‌షిప్ కాన్‌క్లేవ్.. పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం
- కార్యకర్తలే పార్టీకి బలం.. కూటమి ఐక్యత ముఖ్యం
- గత పాలనపై విమర్శలు.. ఫ్యాక్ట్‌తో కౌంటర్ ఇవ్వండి
- అభివృద్ధి, సంక్షేమంలో దూకుడు
- రాష్ట్ర అభివృద్ధికి స్వర్ణాంధ్ర 2047 విజన్
- కాంక్లేవ్ ప్రధాన ఉద్దేశం అదే..




రాష్ట్రంలోని పోలవరం సహా అన్ని సాగునీటి ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, ప్రతి ఎకరాకు నీరు అందించి తెలుగుతల్లికి జలహారతి పట్టడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మిగతా 2లో

## జగన్, విజయసాయిరెడ్డి ఇద్దరూ క్రైమ్ పార్టనర్స్




- విజయసాయిరెడ్డి కొత్త పార్టీ యత్నాలపై సత్యకుమార్ విమర్శలు
- ప్రజాధనాన్ని దోచుకున్న వ్యక్తి ఏ ముఖం పెట్టుకుని పార్టీ పెడుతున్నారని ప్రశ్న
- జగన్ కేసుల్లో విజయసాయి ఏ-2గా ఉన్నారని వ్యాఖ్య

రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు యత్నాలపై ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీ పెట్టుకునే హక్కు అందరికీ ఉందని, మిగతా 2లో

## కావలి ట్రంకురోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లను నరకవద్దు

### దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి






**కావలి:(స్ఫూర్తి పత్రిక) సెప్టెంబర్ 07 :** కావలి పట్టణంలోని ట్రంకురోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లను నరకవద్దు అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు.చెట్లు,20 సంవత్సరాల నుండి మున్సిపాల్టీ నిధులతో ఏర్పాటు చేసి పెంచిన చెట్లను దారుణంగా నరికి వేయడం అన్యాయం చెట్లు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు.సోమవారం ఆర్‌డిఓ కార్యాలయం వద్ద నిరసన తెలియచేసి కావలి ఇన్‌చార్జ్ ఆర్‌డిఓ ప్రమీలరాణికి వినతిపత్రం అందచేసారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ పట్టణానికి వచ్చిన పల్లె వాసులకు ఆ చెట్టుకింద సేద తీర్చుకొని ఆరోగ్యపరంగా వెళ్ళుతున్నారని తెలియచేసారు.వాతావరణ సమతుల్యత చెట్లు లేకపోతే దెబ్బతింటుందన్నారు.వర్షాలు సకాలంలో పడటం లేదన్నారు. రైతులు పంటలు పండించుకోవడం కష్టంగా ఉందన్నారు.చెట్లు ఎంతో మానవాళికి మేలు చేస్తున్నప్పటికి చెట్లు తొలగిస్తే కాంట్రాక్టర్లు బాగుపడుతారే తప్ప లక్షల కుటుంబాలు ఇబ్బంది పడుతారని తెలిపారు.కాబట్టి పట్టణ ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లను తొలగించకుండా చూడాలని తెలిపారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా 33 శాతం చెట్లు పెంచాలని అటవీ శాఖ తరుపున తెలియచేస్తున్నారని ఎవరు కూడా చెట్లు నరికే పరిస్థితి చేయకూడదని తెలిపారు.ప్రభుత్వం ఆలోచించి చెట్లు నరకకుండా రోడ్లు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలలో జెడ్డా వాసు,కె నరసింహరావు,పి ఏడుకొండలు, ముత్తు మణి,రమేష్,అనేక మంది పాల్గొన్నారు.

## ముగిసిన ఉరుకుంద ఈరన్న స్వామి పల్లకి ఉత్సవం.





**(స్ఫూర్తి పత్రిక) సెప్టెంబర్ 07 : కోసిగి:** శ్రావణమాసం సందర్భంగా నాలుగు గురువారాలు, నాలుగు సోమవారాలలో భాగంగా నాలుగవ సోమవారం ఉరుకుంద ఈరన్న స్వామి పల్లకి ఉత్సవం కందుకూరు ఆర్డీఎస్ తుంగభద్ర నది వద్ద చక్రస్నానం గావించి భక్తులకు దర్శనం కల్పించి తిరుగు ప్రయాణం కందుకూరు, కామన్ దొడ్డి మీదుగా స్వామి వారు ఉరుకుంద చేరుకున్నారు. ఉరుకుంద ఈరన్న స్వామి తిరుగు ప్రయాణమైన తర్వాత కందుకూరు, చుట్టు ప్రక్క గ్రామాలలో పండగ జరుపుకుంటారు. అందులో భాగంగా కందుకూరులో జరిగే జాతరలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, బలప్రదర్శనలు నిర్వహిస్తారు. నేల కోసిగి గ్రామానికి చెందిన పూజారి సిద్ధ రమేష్ 170 కేజీల ముందు నువ్వు ఎత్తి ప్రశంసలు పొందాడు. నేల కోసిగి గ్రామానికి చెందిన ప్రజలు, యువకులు హర్షం వ్యక్తం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, సీ ఐ మంజునాథ్, ఎస్సై రమేష్ రెడ్డి, ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.


## డి బి ఎస్ ఇంజినీరింగ్ కాలేజీలో బి టెక్ చివరి సంవత్సరం విద్యార్థులకు 10 రోజుల శిక్షణా కార్యక్రమం



**కావలి(స్ఫూర్తి పత్రిక) సెప్టెంబర్ 07 :** :కావలి పట్టణంలోని డిబిఎస్ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ దామిశెట్టి సురేష్ బాబు మరియు కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు సూచనల మేరకు కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో సెమినార్ హాల్ నందు బి టెక్ చివరి సంవత్సరం విద్యార్థులకు క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి వి రావు అధ్యక్షతన జరుగుతోంది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రస్తుత కాంపిటీటివ్ ప్రపంచంలో కార్పొరేట్ ఉద్యోగాలు సాధించడానికి సాంకేతిక విద్యతో పాటు సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు ఆప్టిట్యూడ్ పరిజ్ఞానం చాలా అవసరమని తెలిపారు.విద్యార్థులందరూ ఈ 10 రోజుల శిక్షణను క్రమం తప్పకుండా ఉపయోగించుకొని మంచి ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు.మొత్తం 10 రోజుల పాటు నిర్వహించే ఈ ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో ప్రముఖ ట్రైనర్ కే శ్యామ్ బాబు విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు.కాంపిటేటివ్ మరియు రిక్రూట్‌మెంట్ ఎగ్జామ్స్‌లో సమస్యలను సులభంగా, త్వరగా పరిష్కరించే లాజికల్ ట్రిక్స్ సాఫ్ట్ కమ్యూనికేషన్ స్కిల్స్ ఆత్మవిశ్వాసంతో మాట్లాడటం, బాడీ లాంగ్వేజ్ మరియు ప్రొఫెషనల్ స్కిల్స్ పెంపొందించడం,కార్పొరేట్ కంపెనీల ఇంటర్వ్యూలను భయం లేకుండా ఎదుర్కొనేందుకు ప్రాక్టికల్ మాక్ ఇంటర్వ్యూ సెషన్లు తెలిపారు. ?ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ జి సురేష్ బాబు ఐటీ విభాగం అధ్యాపకులు మరియు బి.టెక్ చివరి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదిన బావిలో పూడిక తీయడంలో ఎమ్మెల్యే చొరవ హర్షనీయం.





**కావలి:(స్ఫూర్తి పత్రిక) సెప్టెంబర్ 07 :** కావలి పట్టణంలోని 13వ వార్డులో గత కొన్ని సంవత్సరాల నుంచి అగ్రహారం బావి ఒక సైడ్ గోడ కూలిపోవడం వలన వర్షాలు వచ్చి చెరువు నిండినప్పుడు బావిలో నీరు చెరువులో నీళ్లు ఒకటై ఆ నీటిని ప్రజలు వాడుకోవడం వల్ల చాలా ఇబ్బందులకు గురవటం జరిగింది.13వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు కావలి నియోజకవర్గ శాసనసభ్యులు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి దగ్గరకు ఈ సమస్యను తీసుకోపోవడం జరిగింది.ఎమ్మెల్యే కృష్ణారెడ్డి కావలి మున్సిపాలిటీ కమిషనర్ తో మాట్లాడి యుద్ధ ప్రాతిపదిన సోమవారం పూడిక తీయడం జరుగుతుంది.తక్షణమే స్పందించి ఈరోజు పనులను ప్రారంభించిన మున్సిపాలిటీ కమిషనర్ కి అలాగే ఎమ్మెల్యే కృష్ణారెడ్డి కి 13వ వార్డు కమిటీ సభ్యుల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని తెలిపారు.ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వెంటనే పరిష్కారం చూపినందుకు ప్రత్యేక ధన్యవాదాలు మీ సేవాభావం, చొరవ మాకు ఎంతో అభినందనీయం ప్రోత్సాహకరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో 13వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పృద్వి,నాయకులు కురేటి శ్రీనివాసులు,గాదం శెట్టి వంశీకృష్ణ,పూడిపర్తి మురళి, సుధీర్ యాదవ్,మెట్ట కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యత వహించి రాజీనామా చేయాలి
- స్పోర్ట్స్ కోటా నియామకాలపై సీబీఐ విచారణకు పత్తికొండ రాజు డిమాండ్
- మెగా డీఎస్సీ కాదు.. నిరుద్యోగులకు దగా డీఎస్సీ
- స్పోర్ట్స్ కోటా ఎంపికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపణ
- అర్హత లేని వారికి ఉద్యోగాలు కట్టబెట్టారంటూ విమర్శ

**కర్నూలు, సెప్టెంబర్ 7 (స్ఫూర్తి పత్రిక):** గత ఏడాది నిర్వహించిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియలో అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకున్నాయనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమాచార హక్కు విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు పత్తికొండ రాజు డిమాండ్ చేశారు. ఈ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా పత్తికొండ రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉపాధ్యాయ నియామక ప్రక్రియపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. పరీక్షల నిర్వహణ, ఎంపిక ప్రక్రియ, మెరిట్ జాబితాలు, అభ్యర్థుల వివరాల బహిర్గతం వంటి అంశాల్లో పారదర్శకత లోపించిందని ఆరోపించారు. పేపర్ల లీకేజీ, మెరిట్ జాబితాల అదృశ్యం, సమాచార తొలగింపు వంటి అంశాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

### స్పోర్ట్స్ కోటా ఎంపికలపై ఆరోపణలు

ప్రత్యేకంగా స్పోర్ట్స్ కోటా కింద జరిగిన నియామకాలపై తీవ్ర అనుమానాలు ఉన్నాయని పత్తికొండ రాజు తెలిపారు. అహర్నిశలు శ్రమించి పతకాలు సాధించిన నిజమైన క్రీడాకారులకు అన్యాయం జరిగి, అర్హతలపై సందేహాలు ఉన్న కొందరికి ఉద్యోగాలు దక్కాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు.కర్నూలు జిల్లా కౌతాళం మండలం వల్లూరు పాఠశాలలో పనిచేస్తున్న ఈడిగ ప్రభాకర్ గౌడ్కు సంబంధించి అర్హతలపై వచ్చిన ఆరోపణలను అధికారులు విచారించి వాస్తవాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. టెట్ అర్హత లేకుండా ఉపాధ్యాయ ఉద్యోగం ఎలా లభించిందనే అంశంపై స్పష్టత ఇవ్వాలని కోరారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారుల అధికారిక వివరణ వెలువడాల్సి ఉందన్నారు.జూడో, ఫెన్సింగ్, గుర్రపు స్వారీ వంటి క్రీడల పేరుతో జరిగిన ఎంపికలపై కూడా పూర్తి స్థాయి పరిశీలన అవసరమని అన్నారు. స్పోర్ట్స్ కోటా కింద ఎంపికైన ప్రతి అభ్యర్థి ధ్రువపత్రాలను సంబంధిత జాతీయ, రాష్ట్ర క్రీడా సమాఖ్యల ద్వారా పునఃపరిశీలించాలని కోరారు.

### ఎంపిక జాబితాలు బహిర్గతం చేయాలి

ప్రభుత్వ నియామకాల్లో సాధారణంగా ఎంపికైన అభ్యర్థుల వివరాలు అధికారికంగా అందుబాటులో ఉంచుతారని, కానీ ఈసారి ఎంపికైన వారికి మాత్రమే నేరుగా సమాచారం పంపడంపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయని పత్తికొండ రాజు అన్నారు. అభ్యర్థుల పూర్తి వివరాలు, మెరిట్ జాబితాలు, జిల్లాల వారీగా ఎంపిక ప్రమాణాలు, కటాఫ్ మార్కులు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

### సీబీఐ విచారణకు డిమాండ్

డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో జరిగే విచారణతో పూర్తి పారదర్శకత సాధ్యమవుతుందన్న నమ్మకం తమకు లేదని, అందువల్ల కేంద్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని పత్తికొండ రాజు డిమాండ్ చేశారు. నకిలీ ధ్రువపత్రాలు ఉన్నట్లు తేలితే వాటిని సమర్పించిన వారు, అక్రమాలకు సహకరించిన వ్యక్తులు, బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.అర్హతలేని వారి ఎంపికలు రద్దు చేసి, నిజమైన మెరిట్ సాధించిన క్రీడాకారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్రీడాకారులు, నిరుద్యోగ అభ్యర్థులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టి, అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని పత్తికొండ రాజు హెచ్చరించారు.



## "బద్ లావ్ జరూర్ - మార్పు కావాలి"

# నినాదంతో ఢిల్లీలో సిపిఐ ర్యాలీ విజయవంతం

**డోన్ (స్ఫూర్తి పత్రిక) సెప్టెంబర్ 07 :** "బద్ లావ్ జరూర్ - మార్పు కావాలి" అనే నినాదంతో సెప్టెంబర్ 1న ఢిల్లీలో జరిగిన సిపిఐ బహిరంగ సభ, ర్యాలీ విజయవంతంగా జరిగిందని, దేశవ్యాప్తంగా సిపిఐ శ్రేణుల్లో సమరోత్సాహాన్ని నింపిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. రామాంజనేయులు తెలిపారు.డోన్ పట్టణంలోని నక్కి రామన్న భవన్ లో ఈరోజు జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అనేక మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ 12 సంవత్సరాల పాలనలో ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరించడం వల్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, ఢిల్లీలో విజయవంతమైన సిపిఐ బహిరంగ సభ ఇందుకు నిదర్శనమని తెలిపారు.ఈ బహిరంగ సభను విఫలం చేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఎన్ని ఆటంకాలు సృష్టించినప్పటికీ 80 వేల మందికి పైగా స్వచ్ఛందంగా తమ సొంత ఖర్చులతో ఈ సభలో పాల్గొన్నారని తెలిపారు.సర్దార్ భగత్ సింగ్ జయంతి సందర్భంగా జరగవలసిన ఈ బహిరంగ సభకు అనుమతి ఇవ్వక ముందుకు జరిపి సెప్టెంబర్ 1న అనుమతించారని, కేరళ, తమిళనాడు రాష్ట్రాల సిపిఐ నాయకత్వం ఏర్పాటు చేసుకున్న ప్రత్యేక రైళ్లను ఉద్దేశపూర్వకంగా రద్దు చేశారని ఆరోపించారు.డబుల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకునే ఉత్తరప్రదేశ్ యోగి ప్రభుత్వం ఢిల్లీ చుట్టుపక్కల సభకు సిద్ధమైన సిపిఐ శ్రేణులను ఇంటి వద్దనే నిర్బంధించడం, షాజహాన్ పూర్ సిపిఐ జిల్లా కార్యదర్శిని సభకు రానివ్వకుండా బెదిరించి ఆయన వ్యాపారాన్ని మూసివేస్తామని బెదిరించడం, సుల్తాన్ గంజ్ లో సిపిఐ సభ్యుని ఇంటిని కూల్చివేయడం వంటి అనేక బెదిరింపులకు పాల్పడినప్పటికీ సభ జయప్రదం కావడం నరేంద్ర మోడీ, అమిత్ షాలకు చెంపపెట్టు వంటిదని అన్నారు.ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాస్తూ, నియంతృత్వ పాలనలో ప్రశ్నించే ప్రతిపక్షాలను, యువతను, మేధావులను అర్బన్ నక్సల్స్, దిమాగీ నక్సల్స్ అని రకరకాల పేర్లతో కించపరిచే హీన సంస్కృతికి దిగజారారని విమర్శించారు.

### భవిష్యత్ కార్యాచరణ:

బహిరంగ సభ అనంతరం మూడు రోజుల పాటు జరిగిన జాతీయ సమితి సమావేశాల్లో భవిష్యత్ పోరాట కార్యక్రమాన్ని రూపొందించారని తెలిపారు.

1. అక్టోబర్ 02న దేశవ్యాప్తంగా మత సామరస్య దినంగా పాటించాలి.
2. నవంబర్ 07న ప్రపంచ ప్రథమ విప్లవ వార్షికోత్సవాన్ని నిర్వహించాలి.
3. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ డిసెంబర్ 1,2,3 తేదీల్లో "జైల్ భరో" కార్యక్రమాన్ని నిర్వహించి స్వచ్ఛందంగా 5 లక్షల మంది అరెస్ట్ కావాలని నిర్ణయించారు.

కేంద్రంలో నరేంద్ర మోడీతో అంటకాగుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమికి నాయకత్వం వహిస్తున్న చంద్రబాబునాయుడు పాలనా దుష్ఫలితాలపై సెప్టెంబర్ 08న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం, సెప్టెంబర్ 27-30 తేదీల్లో కడపలో జరిగే రాష్ట్ర సమితి సమావేశాల్లో చర్చించి బలమైన ప్రజా ఉద్యమాలకు సన్నద్ధం అవుతున్నట్లు తెలిపారు.పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదలతో బియ్యం, పప్పు, వంట నూనెలు, కూరగాయలు సహా అన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజల జీవన పరిస్థితులు దుర్భరంగా మారాయని, ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 09వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయని, తక్షణమే అన్ని మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించి సహాయ చర్యలు చేపట్టాలని, నష్టపోయిన రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, మత్స్యకారులు, చేతి వృత్తిదారులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11వ తేదీన అన్ని మండల కేంద్రాలలో జరిగే ధర్నాలకు సిపిఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రాధాకృష్ణ, ఏఐటీయూసీ డోన్ మండల అధ్యక్షులు ఎస్. పులి శేఖర్, డిప్యూటీ కార్యదర్శి ఎన్.కె. రామ్మోహన్ లు పాల్గొన్నారు.

# వినాయక మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

- డీజేలకు అనుమతి లేదు ..
- ఆలూరు సీఐ రవి శంకర్‌రెడ్డి ..

**ఆలూరు(స్ఫూర్తి పత్రిక) సెప్టెంబర్ 07 :** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండపాల ఏర్పాటు, నిమజ్జన కార్యక్రమాల నిర్వహణలో నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల సూచనలు, నిబంధనలు పాటించాలని ఆలూరు సీఐ రవిశంకర్‌రెడ్డి సూచించారు. ఉత్సవాలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.మండపాల ఏర్పాటుకు అనుమతుల కోసం నిర్వాహకులు పోలీస్ స్టేషన్‌కు స్వయంగా రావాల్సిన అవసరం లేదని, ఆన్‌లైన్ సింగిల్ విండో విధానం ద్వారా అవసరమైన వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలని సీఐ తెలిపారు. సంబంధిత శాఖల అనుమతుల ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి చేసుకోవాలని సూచించారు.మూడో రోజే నిమజ్జనం పూర్తి చేయాలనివినాయక విగ్రహాల నిమజ్జనానికి నిర్వాహకులు ముందుగానే ప్రణాళిక రూపొందించుకోవాలని రవిశంకర్ రెడ్డి సూచించారు. ప్రతి మండపం వద్ద ఏర్పాటు చేసిన విగ్రహాన్ని మూడో రోజునే నిమజ్జనం పూర్తి చేసేలా కార్యక్రమాన్ని రూపొందించకోవాలని తెలిపారు. నిర్ణీత కాలపరిమితిని మించి విగ్రహాలను ఉంచితే అనుమతి నిరాకరించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు.మండపాల వద్ద విద్యుత్ సరఫరా కోసం అక్రమంగా హుకింగ్ చేయరాదని సీఐ హెచ్చరించారు. విద్యుత్ శాఖ సిబ్బంది, లైన్‌మెన్ లేదా ఏఈ ద్వారా అధికారికంగా, చట్టబద్ధమైన విద్యుత్ కనెక్షన్ పొందాలని సూచించారు. అక్రమ విద్యుత్ కనెక్షన్ల వల్ల విద్యుదాఘాతాలు, అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.మండపాలను ఏర్పాటు చేసిన నిర్వాహకులు రాత్రివేళ అక్కడ బస చేస్తూ భద్రతను పర్యవేక్షించాలని సూచించారు. కేవలం దీపాలు వెలిగించి మండపాన్ని ఖాళీగా వదిలివెళ్లడం సరికాదన్నారు. పశువులు లేదా ఇతర కారణాలతో మండపానికి నష్టం వాటిల్లి, తద్వారా శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.నిమజ్జన సమయంలో పోలీసు శాఖ నిర్దేశించిన సమయాలు, మార్గాలను నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలని సీఐ రవిశంకర్‌రెడ్డి తెలిపారు. నిమజ్జనానికి వినియోగించే వాహనాలకు సంబంధించి అవసరమైన రికార్డులు, చట్టబద్ధమైన పత్రాలు ఉండాలని సూచించారు.

### డీజేలకు అనుమతి లేదు ...

వినాయక ఉత్సవాలు, నిమజ్జన ఊరేగింపుల్లో డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని సీఐ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి డీజేలను వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలకు అనుగుణంగా మైక్ సెట్లు, సంప్రదాయ డ్రమ్స్, ఇతర సంప్రదాయ వాయిద్యాలను మాత్రమే వినియోగించాలని సూచించారు.నిమజ్జన కేంద్రాల వద్ద రద్దీ, ప్రమాదాలను నివారించేందుకు నిర్వాహకులు వీలైనంత ముందుగా అక్కడికి చేరుకుని నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలని సీఐ సూచించారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలు, నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించి శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని ఆయన కోరారు.




## రాంప్రియనగర్‌లో అక్రమ నిర్మాణాలు తొలగించాలి..!

భూహక్కుదారుల ఫిర్యాదు

అనుమతులు, అప్రూవల్స్ రద్దు చేయాలని విజ్ఞప్తి

**కర్నూలు (స్ఫూర్తి పత్రిక) సెప్టెంబర్ 07 :** కర్నూలు నగర పరిధిలోని రాంప్రియనగర్ సర్వే నం.686/1లోని 4.57½ సెంట్ల భూమిపై జరిగిన అక్రమ నిర్మాణాలను తొలగించి న్యాయం చేయాలని ఎం.బ్రహ్మానందరెడ్డి, పీవీ.బ్రహ్మారెడ్డి, ఆర్.ఇమ్మానియేల్, సంజీవరెడ్డి తదితరులు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరిని కోరారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ భూమికి సంబంధించి వివిధ న్యాయస్థానాల్లో జరిగిన కేసుల్లో తమకు అనుకూలంగా తీర్పులు వచ్చాయని, సదరు భూమిపై తమకు సర్వహక్కులు ఉన్నా యని తెలిపారు. గతంలో స్టేటస్‌కో ఉత్తర్వులు కూడా ఉన్నప్పటికీ కొందరు వాటిని పట్టించు కోకుండా భూమిపై నిర్మాణాలు చేపట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు.తమ భూమిపై చేపట్టిన నిర్మాణాలకు సంబంధించి మంజూరు చేసిన అనుమతులు, అప్రూవల్స్‌ను పరిశీలించి రద్దు చేయడంతో పాటు అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరారు. న్యాయ స్థానాల ఉత్తర్వు లు, తమ భూహక్కులను పరిగణనలోకి తీసుకుని సంబంధిత అధికారులతో విచారణ జరిపిం చాలని విజ్ఞప్తి చేశారు. భూమిని పరిరక్షించుకు నేందుకు తాము ప్రహరీ గోడ నిర్మించుకుం టుండగా ప్రత్యర్థులు అడ్డుకుంటున్నారని తెలిపారు.ప్రహరీ గోడ నిర్మాణ పనులను అడ్డుకోవడంతో పాటు తమను దుర్భాషలాడుతూ, దాడులకు పాల్పడు తున్నారని ఆరోపించారు. దీంతో భూమి విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను తొలగించి, తమ భూమిపై హక్కులను పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే తమకు రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు.వారి ఫిర్యాదుపై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. సమస్యను పరిశీలించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## పిఆర్ఎ పద్ధతులపై గ్రామీణ అవగాహన



**ఎమ్మిగనూరు (స్ఫూర్తి పత్రిక) సెప్టెంబర్ 07 :** గోనెగండ్ల మండలం పిల్లిగుండ్ల గ్రామంలో పిఆర్ఎ (పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ ) పద్ధతులపై గ్రామీణ అవగాహన కార్యక్రమం కేవీకే బనవాసి ఆధ్వర్యంలో జేసీ దివాకర్ రెడ్డి వ్యవసాయ కళాశాల బీఎస్సీ అగ్రికల్చర్ చివరి సంవత్సరం 10 మంది విద్యార్థులతో నిర్వహించారు.కార్యక్రమంలో పిల్లిగుండ్ల, ఒంటడిదిన్నె గ్రామ రైతులతో కలిసి గ్రామ పటం,రిసోర్స్ మ్యాపింగ్,కాలక్రమ పటం, సీజనల్ అనాలిసిస్, మ్యాట్రిక్స్ ర్యాంకింగ్, ప్రాబ్లమ్ ట్రీ వంటి పిర్ఎ పద్ధతులను నిర్వహించి,మిరప,పత్తి,ఉల్లి తదితర పంటల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించారు.అనంతరం వర్షాభావ పరిస్థితుల్లో దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి,గులాబీ రంగు పురుగు,పచ్చదోమ ,తెల్లదోమ నివారణకు పసుపు,నీలం జిగురు అట్టలను ఎకరానికి 10 చొప్పున ఏర్పాటు చేసుకోవాలని, పత్తిలో 13-0-45 మరియు మ్యాగ్నీషియం సల్ఫేట్ పిచికారీ,వివిఎం వినియోగం ద్వారా మొక్కల ఒత్తిడి తట్టుకునే శక్తి, పోషకాల వినియోగ సామర్థ్యాన్ని పెంచుకోవాలని రైతులకు సూచించారు.ఉల్లిలో తామరపురుగు,ఆకు మాడు సమస్యలకు ట్రైకోడెర్మా, సూడోమోనాస్ ఆధారిత జీవ నియంత్రణ పద్ధతులను వివరించారు.ఈ కార్యక్రమంలో కేవీకే కార్యక్రమ సమన్వయకర్త డా.కే.రాఘవేంద్ర చౌదరి, విస్తరణ శాస్త్రవేత్త డా.టీ. శ్రీ చందన, విద్యార్థులు మరియు రైతులు పాల్గొన్నారు.

### కార్గో 'త్రీ-వీలర్ల'కు రెండో విడత సబ్సిడీ..

# ఒక్కో ఆటోకు ఎంతొస్తుందంటే?



ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు ప్రవేశపెట్టిన పీఎం ఇ-డ్రైవ్ పథకం కింద కార్గో త్రీ వీలర్ ఆటోలకు రెండో విడత సబ్సిడీని ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. అనుకున్న లక్ష్యాన్ని ముందుగానే చేరుకున్న క్రమంలో ముందుగానే ప్రారంభించింది. రెండో విడతలో ఒక్కో త్రీవిలర్‌కు రూ.25 వేల వరకు సబ్సిడీ ఇవ్వనుంది కేంద్రం. మరి ఆ వివరాలు ఇప్పుడే తెలుసుకుందాం. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం పలు పథకాలను తీసుకొచ్చిన సంగతి తెలిసింది. ప్రస్తుతం పీఎం ఇ-డ్రైవ్ స్కీమ్ అందుబాటులో ఉంది. దీని ద్వారా రెండు విడతలుగా రాయితీ కల్పించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ క్రమంలోనే సరకు రవాణా కోసం ఉపయోగించే ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లు (ఆటో రిక్షాలు) కొనుగోలుదారులకు రెండో విడత సబ్సిడీ ప్రయోజనాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇకపై కొనుగోలు చేసే విద్యుత్ త్రీ చక్రవాహనాలకు రెండో విడత సబ్సిడీ వర్తించనుంది. మరి ఒక్కో ఆటోకు ఎంత సబ్సిడీ వస్తుంది? అనేది తెలుసుకుందాం.ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.10,900 కోట్లతో పీఎం ఇ-డ్రైవ్ పథకాన్ని ప్రారంభించింది. ఈ క్రమంలో మొదటి విడతలో త్రీ-వీలర్ల విభాగంలో ఒక్కో వాహనానికి రూ.50 వేల చొప్పున సబ్సిడీ అందించింది. ఇక రెండో విడతలో దానిలో సంగం అంటే రూ.25 వేలు సబ్సిడీ ఇవ్వనుంది. ఈ ఏడాది సెప్టెంబర్ 2024లోనే పీఎం ఇ-డ్రైవ్ పథకాన్ని కేంద్ర ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎల్5 కేటగిరి ఎలక్ట్రిక్ త్రీవీలర్ వాహనాల విభాగంలో ఈ ఆర్థిక సంవత్సరంలో 80,546 వాహనాలకు, వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26లో 1,24,846 వాహనాలకు రాయితీ కల్పించాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించుకుంది. అయితే ఈ ఆర్థిక ఏడాది లక్ష్యాన్ని నవంబర్ 7, 2024 నాటికే సబ్సిటీ ఇవ్వాల్సిన వాహనాల సంఖ్య 80,546 దాటిపోయింది.ఈ కారణంగానే వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26 అంటే ఏప్రిల్ 1, 2025 నుంచి ప్రారంభించాల్సిన రెండో విడత రాయితీ పథకాన్ని ముందుగానే ప్రారంభించింది. నవంబర్ 8, 2024 నుంచి 2026, మార్చి 31 వరకు వాహన పోర్టల్‌లో నమోదయ్యే 1,24,846 ఎలక్ట్రిక్ కార్గో త్రీవీలర్లకు ఈ సబ్సిడీ అందించనుంది. వాహనాలను బట్టి కిలోవాట్ అవర్ బ్యాటరీకి రూ.2,500 చొప్పున సబ్సిడీ ఇవ్వనుంది. తొలి విడతలో కిలోవాట్ అవర్ బ్యాటరికీ రూ.5 వేల చొప్పున రాయితీ కల్పించింది. రెండో విడతలో అందులో సగం ఇస్తామని ముందుగానే నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ పథకం కింద ఎలక్ట్రిక్ టూ వీలర్లు, త్రీ వీలర్లకు రూ.10,900 కోట్లు రాయితీ కల్పించాలని కేంద్ర సర్కార్ నిర్ణయించింది.

## ప్రభుత్వ స్కీమ్ PPFలో ఇన్వెస్ట్ చేయాలా? ఇలా ఇంట్లోంచే SBIలో అకౌంట్ తీసుకోవచ్చు!




కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పొదుపు పథకం పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌లో మీరు డబ్బులు పెట్టుబడి పెట్టాలనుకుంటున్నారా? అయితే మీరు పోస్టాఫీసుతో పాటు బ్యాంకుల్లోనూ ఖాతా తీసుకొవచ్చు. మీరు దేశీయ దిగ్గజ బ్యాంక్ ఎస్బీఐలో చాలా ఈజీగా పీపీఎఫ్ అకౌంట్ తీసుకోవచ్చు. ఇంట్లో కూర్చునే యోనో యాప్ ద్వారా చాలా సింపుల్ ప్రాసెస్ ద్వారా ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చు. ఆ వివరాలు ఇప్పుడే తెలుసుకుందాం. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో ఒకటైన పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్) స్కీమ్‌కు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. దీర్ఘకాలంలో ఇందులో మంచి రాబడి అందుకోవచ్చు. పోస్టాఫీసుతో పాటు బ్యాంకుల్లోనూ ఈ స్కీమ్‌లో చేరేందుకు అవకాశం ఉంది. మీరు కూడా పీపీఎఫ్ పథకంలో పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేస్తున్నారా? అయితే ఇది మీకోసమే. మీరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%ాదీ×%)లో చాలా సులభంగా పీపీఎఫ్ ఖాతా తెరవవచ్చు. ఎస్‌బీఐ యోనో యాప్ (%ూచీూ ూజూజూ%) ద్వారా తమ పేరుపై ఈజీగా పీపీఎఫ్ అకౌంట్ ఓపెన్ చేయవచ్చు.ఈ పథకంలో ఒకేసారి లంప్‌సమ్ విధానంలో పెట్టుబడి పెట్టవచ్చు లేదా విడతల వారీగా కొద్ది కొద్దిగా ఇన్వెస్ట్ చేయవచ్చు. ప్రతి సంవత్సరం మార్చి 31వ తేదీన వడ్డీ అనేది జమ అవుతుంటుంది. ప్రతి నెల 5వ తేదీలోపు ఉన్న కనీస బ్యాలెన్స్ ఆధారంగా వడ్డీ లెక్కిస్తారు. అంటే ప్రతి నెలా 5వ తేదీలోపు డబ్బులు జమ చేసినట్లయితే దానిపైనా వడ్డీ వస్తుంది. దీంతో ఎక్కువ రాబడి పొందవచ్చు.. అయితే ఎస్‌బీఐ యోనో యాప్ ద్వారా ఇంట్లో నుంచే ఏ విధంగా పీపీఎఫ్ అకౌంట్ తెరవవచ్చో ఇప్పుడు మన ఈజీ స్టెప్స్‌లో తెలుసుకుందాం.ముందుగా ఎస్‌బీఐ యోనో యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. యోనో యాప్ లోకి లాగిన్ కావాలి. అందులో మై ఇన్వెస్ట్‌మెంట్స్ ఆప్షన్‌లోకి వెళ్లిన తర్వాత కొత్త పీపీఎఫ్ అకౌంట్ కోసం అప్లికేషన్ కోసం ఓపెన్ పీపీఎఫ్ అకౌంట్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి.రెండో స్టెప్‌లో మీ వివరాలు వెరిఫై చేసి బ్రాంచీని ఎంచుకోవాలి. అందుకోసం మీ ఖాతా ఉన్న హోమ్ బ్రాంచ్ లేదా ఇతర బ్రాంచీలను ఎంచుకోవచ్చు. అయితే, డీఫాల్ట్‌గా హోమ్ బ్రాంచీ ఉంటుంది. లేదా బ్రాంచ్ కోడ్, జీపీఎస్ లొకేషన్ ఆధారంగా వేరే బ్రాంచీలను సైతం ఎంచుకునే వీలుంటుంది.మూడో స్టెప్‌లో నామినీ వివరాలు ఇవ్వాలి. పీపీఎఫ్ ఖాతాకు గరిష్ఠంగా నలుగురి పేర్లను నామినీలుగా చేర్చవచ్చు.నాలుగో స్టెప్‌లో యోనో యాప్ లావాదేవీ ఖాతాల నుంచి క్రెడిట్ల కోసం నెలవారీ స్టాండింగ్ సూచనలను సెటప్ చేయాలి.ఐదో స్టెప్‌లో మీ వివరాలను ఓసారి పునఃసమీక్షించుకుని డేటాను ధ్రువీకరించాలి. అలాగే మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కి వచ్చే ఓటీపీని ఎంటర్ చేసి నియమ నిబంధనలకు యాక్సెప్ట్ చేయాలి.చివరగా మీకు పీపీఎఫ్ అకౌంట్ ఓపెనింగ్ ప్రాసెస్ పూర్తవుతుంది. ఆ తర్వాత మీ తొలి విడత పెట్టుబడి చెల్లించాలి.

## అధిక వడ్డీ ఇచ్చే స్పెషల్ 'ఎఫ్‌డీ' స్కీమ్.. ఇంకో 2 రోజులే ఛాన్స్.. రూ.5 లక్షలకు ఎంతొస్తుంది?

అధిక వడ్డీ ఆఫర్ చేస్తూ ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన ఇండియన్ బ్యాంక్ అందిస్తోన్న స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్ గడువు ఈనెలాఖరుతో ముగుస్తుంది. ఈ పథకంలో ఇన్వెస్ట్ చేసే వారికి గరిష్ఠంగా 8.05 శాతం మేర వడ్డీ అందిస్తోంది. అధిక వడ్డీ కోరుకునే వారు నవంబర్ 30వ తేదీలోపు డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. మరి ఇందులు రూ.5 లక్షలు జమ చేస్తే మెచ్యూరిటీ తర్వాత చేతికి ఎంతొస్తుంది? కాల వ్యవధి ఎంత? అనే పూర్తి వివరాలు ఇప్పుడే మనం తెలుసుకుందాం. కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని ఇండియన్ బ్యాంక్ తమ కస్టమర్ల కోసం అత్యధిక వడ్డీ రేటు ఆఫర్ చేస్తూ ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలు అందిస్తోంది. అందులో ఓ స్కీమ్ గడువు నవంబర్ 30, 2024తో ముగుస్తుంది. ఈ పథకం ద్వారా గరిష్ఠంగా 8.05 శాతం మేర వడ్డీ పొందవచ్చు. ఎలాంటి రిస్క్ లేకుండా అధిక రాబడి కోరుకునే వారు గడువు ముగిసేలోపు ఇందులో ఇన్వెస్ట్ చేయడం మంచిది. ఇప్పటికే పలు మార్లు ఈ స్కీమ్ గడువు పొడిగించిన క్రమంలో మరోసారి పొడిగించే అవకాశాలు కనిపించడం లేదు. ప్రస్తుతం ఇండియన్ బ్యాంకు సాధారణంగా డిపాజట్లపై 2.80 శాతం నుంచి 7.10 శాతం వరకు వడ్డీ అందిస్తోంది. స్పెషల్ స్కీమ్ ద్వారా మాత్రమే 8.05 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది.

ఇండ్ సూపర్ 300 డేస్ స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్..

ఇండ్ సూపర్ 300 డేస్ స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్ కాల వ్యవధి 300 రోజులుగా ఉంటుంది. ఇందులో రూ. 5 వేల నుంచి రూ. 3 కోట్ల వరకు డబ్బులు డిపాజిట్ చేసుకోవచ్చు. సాధారణ కస్టమర్లకు అయితే వడ్డీ రేటు 7.05 శాతం ఆఫర్ చేస్తోంది. అదే 60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లకు 7.55 శాతం, 80 ఏళ్ల వయసు దాటిన సూపర్ సీనియర్ సిటిజన్లకు 7.80 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఇందులో జనరల్ కస్టమర్ రూ. 5 లక్షలు జమ చేస్తే మెచ్యూరిటీ తర్వాత రూ. 5,29,700 వరకు వస్తాయి. అదే సీనియర్లకు రూ. 5,31,800 వరకు, సూపర్ సీనియర్లు అయితే రూ. 5,32,900 వరకు లభిస్తాయి.

ఇండ్ సూపర్ 400 డేస్ స్కీమ్..

ఇండియన్ బ్యాంకు ఇండ్ సూపర్ 400 డేస్ స్కీమ్ ద్వారా అధిక వడ్డీ ఇస్తోంది. ఈ స్కీమ్ కాల వ్యవధి 400 రోజులుగా ఉంటుంది. కనీసం రూ. 10 వేల నుంచి రూ. 3 కోట్ల వరకు డిపాజిట్ చేయవచ్చు. సాధారణ డిపాజిటర్లకు 7.30 శాతం వడ్డీ ఇస్తుండగా.. సీనియర్ సిటిజన్లకు 7.80 శాతం, సూపర్ సీనియర్ సిటిజన్లకు 8.05 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఇందులో సాధారణ డిపాజిట్ రూ.5 లక్షలు జమ చేస్తే మెచ్యూరిటీ తర్వాత రూ. 5,40,000 వరకు వస్తాయి. అదే సీనియర్ సిటిజన్ అయితే రూ. 5,42,700 వరకు, సూపర్ సీనియర్ సిటిజన్ అయితే రూ. 5,44,000 వరకు లభిస్తాయి.

### ఒకటి కన్నా ఎక్కువ పాన్ కార్డులుంటే

# రూ.10 వేలు ఫైన్.. వెంటనే ఇలా సరెండర్ చేయండి!

కేంద్ర ప్రభుత్వ పాన్ కార్డులో కీలక మార్పులు చేస్తోంది. క్యూఆర్ కోడ్‌తో కొత్త పాన్ కార్డులు ఇవ్వనుంది. ఈ క్రమంలో తలెత్తుతున్న పలు ప్రశ్నలకు వివరణ ఇచ్చింది. ఒకటికి మించి పాన్ కార్డులు ఉన్న వారు ఏం చేయాలి? తమ పేరుపై ఎన్ని పాన్ కార్డులు ఉన్నాయని తెలుసుకోవడం ఎలా? ఉంటే ఎక్స్ ట్రా కార్డును ఎలా సరెండర్ చేయాలనే విషయాలను వెల్లడించింది. ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టం ప్రకారం ఒకటికి మించి పాన్ కార్డులు ఉంటే రూ.10 వేల వరకు జరిమానా కట్టాల్సి రావచ్చు. మరి మీ పేరుపై ఎన్ని కార్డులు ఉన్నాయో చెక్ చేసుకోండి. ఆదాయపు పన్ను విభాగం పర్మనెంట్ అకౌంట్ నంబర్ (పాన్) 2.0 ప్రాజెక్టుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఇటీవలే ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులో భాగంగా పన్ను చెల్లింపుదారులకు సేవలను మరింత సులభతరం చేయడం, పాన్ కార్డులు, ట్యాన్ కార్డుల జారీ, నిర్వహణను అధునికీకరణించడం వంటి వాటి కోసం ఈ కొత్త ప్రాజెక్టు చేపట్టింది. ఇందులో భాగంగా క్యూఆర్ కోడ్‌తో కొత్త పాన్ కార్డులను జారీ చేయనున్నట్లు ప్రకటించింది. ఈ క్రమంలో పన్ను చెల్లింపుదారుల్లో పలు ప్రశ్నలు తెలత్తాయి. ఈ క్రమంలో ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం పాన్ 2.0 ప్రాజెక్టుకు సంబంధించిన తరుచూ అడిగే ప్రశ్నలకు వివరణ ఇచ్చింది. ఈ మేరకు నవంబర్ 26వ తేదీన పీఐబీ ఓ ప్రకటన విడుదల చేసింది.అందులో ప్రధానంగా ఒకటి కన్నా ఎక్కువ పాన్ కార్డులు కలిగి ఉన్న ట్యాక్స్ పేయర్ల పరిస్థితి ఏంటి? తమ పేరుపై ఎన్ని పాన్ కార్డులు ఉన్నాయని ఎలా తెలుసుకోవాలి? ఉంటే పెనాల్టీ చర్యలను ఎదుర్కోకుండా ఏ విధంగా ఆ కార్డును రద్దు చేయాలి? అనే ప్రశ్నపై చర్చ కొనసాగుతోంది. ఈ క్రమంలో ఆదాయపు పన్ను వివరణ ప్రకారం.. 'ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టం 1961లోని నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి ఒకటికి మించి పాన్ కార్డులు కలిగి ఉండకూడదు. ఒక వేళ ఏ వ్యక్తి వద్దనైనా ఒకటికి మించి పాన్ కార్డులు ఉంటే.. వెంటనే జురిసిడిక్షనల్ అసెసింగ్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లాలి. అదనపు పాన్ కార్డును డిలిట్ లేదా డీయాక్టివేట్ చేయించాలి. పాన్ 2.0 ప్రాజెక్టులో భాగంగా డుప్లికేట్ పాన్ రిక్వెస్టులను ఈజీగా గుర్తించే




వ్యవస్థ వస్తోంది. ఒకటికి మించి పాన్ కార్డుల జారీని తగ్గించేందుకు తగిన సాంకేతికతను తీసుకోస్తున్నాం.' అని పేర్కొంది.కాబట్టి మీకు జారీ చేయబడిన ఏదైన ఇతర పాన్ మీకు కనిపిస్తే ఆదాయపు పన్ను శాఖకు తెలియజేయడం ద్వారా మీరు దాన్ని త్వరగా రద్దు చేసుకోవాలి. ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టంలోని సెక్షన్ 272బీ ప్రకారం ఒకటికి మించి పాన్ కార్డులు ఉంటే మీపై ట్యాక్స్ ఆఫీర్ రూ.10 వేల వరకు పెనాల్టీ విధించేందుకు అవకాశం ఉంది. అందుకే రూ.10 వేల జరిమానా పడకముందే అదనపు కార్డును సరెండర్ చేయాల్సి ఉంటుంది. ఆదాయపు పన్ను వెబ్‌సైట్ ప్రకారం..' అదనపు పాన్ కార్డులను సరెండర్ చేసేందుకు మీరు పాన్ చేంజ్ రిక్వెస్ట్ అప్లికేషన్ ఫారాన్ని నింపి సబ్మిట్ చేయాలి. ఆ ఫారంపై మీరు ఉపయోగించే పాన్ కార్డు నంబర్‌ను రాయాల్సి ఉంటుంది. అలాగే మీ పేరుపై ఉన్న ఇతర పాన్ కార్డుల వివరాలన్నీ ఫారంలోని ఐటమ్ నంబర్ 11లో సూచించాలి. ఆయా పాన్ కార్డుల కాపీలను జత చేసి సంబంధిత ఇన్‌కమ్ ట్యాక్స్ అసెసింగ్ ఆఫీసర్‌కు సబ్మిట్ చేయాలి.' దీంతో మీకు అవసరం లేని పాన్ కార్డులు రద్దు చేస్తారు.

# రూ.27 కోట్ల ఐపీఎల్ వేతనంలో.. పంత్ చేతికి వచ్చేది ఎంత..? కట్టే పన్నులు ఎంత..?




ఐపీఎల్ 2025 మెగా వేలంలో రిషబ్ పంత్‌ను రూ.27 కోట్లకు లక్నో కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. 2025 ఐపీఎల్ సీజన్‌కు గానూ పంత్‌కు లక్నో యాజమాన్యం రూ.27 కోట్ల వేతనం చెల్లిస్తుంది. అయితే అతడి చేతికి మాత్రం అంత మొత్తం అందదు. పన్నులు, సెస్‌లు పోనూ మిగతా మొత్తాన్ని రిషబ్ అందుకోనున్నాడు.ఐపీఎల్ 2025 మెగా వేలంలో టీమిండియా స్టార్ ప్లేయర్ రిషబ్ పంత్ రూ.27 కోట్లకు అమ్ముడై.. లీగ్ వేలం చరిత్రలో సరికొత్త రికార్డును నమోదు చేశాడు. వేలం తొలి రోజు రిషబ్ పంత్ కోసం లక్నో సూపర్ జెయింట్స్ రూ.20.75 కోట్లకు గరిష్ఠంగా బిడ్ వేయగా.. ఢిల్లీ క్యాపిటల్స్ ఆర్టీఎం ఉపయోగించడంతో.. ఏకంగా రూ.27 కోట్లు ఆఫర్ చేసి మరీ లక్నో పంత్‌ను దక్కించుకుంది.2022 డిసెంబర్ చివర్లో ఘోర రోడ్డు ప్రమాదానికి గురైన రిషబ్ పంత్.. ఇక క్రికెట్ ఆడటం కష్టమని భావించారంతా. కానీ మోకాలి సర్జరీ చేయించుకున్న రిషబ్.. పట్టుదలతో మళ్లీ బ్యాట్ చేతపట్టాడు. టీమిండియాలో చోటు దక్కించుకోవడమే కాకుండా.. మళ్లీ మునపటి ఆటతీరును కనబరుస్తూ భారత జట్టులో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నాడు.ఎట్టి పరిస్థితుల్లో నమ్మకం కోల్పోకూడదనే స్వభావం ఉన్న పంత్‌ను తాము పక్కా ప్లానింగ్‌తోనే కొనుగోలు చేశామని.. అతడి కోసం రూ.25 కోట్ల నుంచి రూ.27 కోట్లు ఖర్చు చేయాలని ముందే అనుకున్నామని లక్నో ఫ్రాంచైజీ యజమాని సంజీవ్ గోయెంకా తెలిపారు.ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచిన రిషబ్ పంత్ వేలంలో రూ.27 కోట్లు పలికినప్పటికీ.. పన్నుల కారణంగా అతడి చేతికి మాత్రం అంత మొత్తం అందదు. పంత్ ఐపీఎల్ వేతనంపై 30 శాతం ఆదాయపు పన్ను వసూలు చేస్తారు. అంటే రూ.27 కోట్ల జీతంలో ఐటీనే రూ.8.06 కోట్లు ఉంటుంది. ఇక మిగిలేది రూ.18.94 కోట్లు. సర్‌ఛార్జీ, హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సుంకాలు కూడా కలుపుకుంటే.. పంత్‌కు లక్నో ఇవ్వనున్న రూ.2 కోట్లలో రూ.11.48 కోట్లకుపైనే భారత ప్రభుత్వ ఖజానాకు చేరతాయి. అప్పుడు సుమారుగా రూ.15.52 కోట్లు పంత్ చేతికి అందుతాయి అయితే మేనేజర్ ఫీజు, ప్రయాణ ఖర్చులు, అకామిడేషన్, ఎక్విప్‌మెంట్ కొనుగోళ్లు, అకౌంటింగ్, ఇతరత్రా ఖర్చులను చూపిస్తే.. పంత్ చేతికి వచ్చే మొత్తం పెరగొచ్చు. ఒకవేళ సర్‌ఛార్జీలేవీ లేకుండా 30 శాతం పన్ను మాత్రమే కట్టాల్సి వస్తే.. పంత్ చేతికి రూ.18.9 కోట్లు వస్తాయి.నూతన ఆదాయ పన్ను విధానం ప్రకారం.. పంత్ అందుకునే రూ.27 కోట్లలో.. 30 శాతం ఐటీ, 25 శాతం సర్‌ఛార్జీ, 4 శాతం సెస్ పోను రూ.16.47 కోట్లు చేతికి వస్తాయని రాజశ్రీ దాస్‌గుప్తా అనే నిపుణుడు తెలిపారు.ఒకవేళ పంత్ గనుక ఐపీఎల్ సమయంలో గాయపడితే.. అతడికి పూర్తి వేతనం అందుతుంది. అదే టోర్నీకి ముందే గాయపడి.. ఐపీఎల్‌లో ఆడలేకపోతే పంత్ బదులు మరో ఆటగాణ్ని తీసుకునే హక్కు ఫ్రాంచైజీకి ఉంటుంది. టోర్నీకి ముందు గాయపడిన విదేశీ ఆటగాళ్లకు ఎలాంటి పరిహారం చెల్లించరు. అదే కాంట్రాక్టు ఉన్న టీమిండియా ప్లేయర్ గాయపడి ఐపీఎల్‌కు అందుబాటులో లేకపోతే. బీసీసీఐ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా అతడికి పూర్తి మొత్తాన్ని చెల్లిస్తారు. 2023 ఐపీఎల్ సీజన్లో యాక్సిడెంట్ కారణంగా ఆడనప్పటికీ.. పంత్‌కు ఇలాగే పూర్తి వేతనం చెల్లించారు.

# ఇన్ఫోసిస్- రిలయన్స్ యాప్‌తో నెలకు రూ. 30 లక్షల ఆదాయం..! వైరల్ వీడియోలో నిజమెంత?


సోషల్ మీడియాలో ఇటీవలి కాలంలో విస్తృతంగా నకిలీ సమాచారం వేగంగా వ్యాప్తి చెందుతోంది. దీని బారిన పడి నష్టపోయే వారి సంఖ్య పెరుగుతూనే ఉంది. డబ్బులు కోల్పోవడం, సున్నితమైన డేటా కోల్పోవడం వంటి నష్టాల్ని ఎదుర్కొంటున్నారు. ఇదే క్రమంలో ఇటీవల ఏఐ సాయంతో డీప్ ఫేక్ వీడియోలు రూపొందించి కూడా ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడు రిలయన్స్- ఇన్ఫోసిస్ సంస్థలు కలిపి ఒక యాప్ రూపొందించినట్లు.. దీనితో భారత పౌరులు డబ్బులు సంపాదించొచ్చంటూ ఒక వీడియో వైరల్ అవుతుంది. ఇది నిజమైనదేనా చూద్దాం. టెక్నాలజీ ఎంత అభివృద్ధి అవుతుందో.. అదే రీతిన మరోవైపు నుంచి చెడు కూడా పెరిగిపోతోంది. అంటే లాభాలతో పాటే నష్టాలూ వెంటాడుతున్నాయి. మనం చెప్పకపోయినా.. చెప్పినట్లు స్టేట్‌మెంట్ల నుంచి వీడియోల వరకు దర్శనమిస్తున్నాయి. ప్రముఖులు ఎక్కువగా దీని బారిన పడుతున్నారు. ముఖ్యంగా డీప్‌ఫేక్స్ ఎక్కువయ్యాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో డీప్‌ఫేక్ వీడియోలు సృష్టించి.. ప్రజల్ని మోసం చేసే ప్రయత్నాలు పెరిగిపోతున్నాయి. గేమింగ్ యాప్స్, ఫైనాన్షియల్ యాప్స్ మొదలైన వాటిని పాపులర్ చేయించేందుకు విరాట్ కోహ్లీ, ముకేశ్ అంబానీ, నీరజ్ చోప్రా, సుధా మూర్తి వంటి ప్రముఖుల డీప్‌ఫేక్ వీడియోలు రూపొందించి వదులుతున్నారు. వీటిల్లో వీడియోల్ని చూసి ప్రజలు తొందరగా మోసపోతారని చెప్పొచ్చు. ఆర్థికంగా లాభాలు వస్తాయని నమ్మిస్తుంటారు. ఇది నమ్మే జనం దీంట్లో పెట్టుబడి పెట్టేందుకు సిద్ధపడతారు. ఇప్పుడు ఇలాగే.. భారత పౌరులు డబ్బులు సంపాదించుకునేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్ కలిసి ఒక యాప్ రూపొందించినట్లు వీడియో వైరల్ అవుతుంది.ఇన్ఫోసిస్ కో ఫౌండర్లు నారాయణ మూర్తి, నందన్ నీలేకని.. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ.. ప్రముఖ జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్దేశాయ్‌తో తాము అభివృద్ధి చేసిన యాప్ గురించి చర్చిస్తున్నట్లు వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.

### క్లెయిమ్ ఏంటంటే..?

రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్ సంస్థలు కలిసి.. భారత పౌరులు డబ్బులు సంపాదించుకునేందుకు ఒక ఆటోమేటెడ్ యాప్ రూపొందించాయి. దీని ద్వారా నెలకు రూ. 30 లక్షల వరకు సంపాదించొచ్చు.

### వాస్తవం ఏంటి?

ఈ యాప్ సృష్టించారన్న దాంట్లో ఎలాంటి నిజం లేదు. దీనిని వీడియో ఏఐ ద్వారా రూపొందించారు. ఇన్ఫోసిస్, రిలయన్స్ కలిసి అలాంటి యాప్ ఏదీ ప్రారంభించలేదు.వీడియోలో కుడి వైపున పైన ఇండియా టుడే లోగో ఉంది. జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్దేశాయ్ అందులో ముగ్గురు దిగ్గజ పారిశ్రామిక వేత్తలతో కలిసి మాట్లాడుతున్నట్లు కనిపిస్తుంది. ముకేశ్ అంబానీ, నందన్ నీలేకని, నారాయణ మూర్తి ముగ్గురు అక్కడ ఉన్నారు. భారత పౌరులు సులువుగా డబ్బును ఆర్జించగలిగే యాప్ అభివృద్ధి చేస్తున్నామని అందులో చెప్పారు. తానే స్వయంగా యాప్ ఉపయోగించి చెక్ చేశానని నారాయణ మూర్తి వీడియోలో చెప్పారు. ముకేశ్ కూడా తాము అత్యుత్తమ ఇంజినీర్లను నియమించుకున్నట్లు అందులో చెబుతున్నట్లు ఉంది. నందన్ నీలేకని కూడా ఆర్థిక వ్యవస్థను పెంచేందుకు ఇదే మంచి అవకాశం అని అందులో చెప్పారు. మొదటి 50 వేల మంది భారతీయులు బెనిఫిట్స్ పొందుతారని.. మంచి ఆదాయం పొందొచ్చని చెప్పడం వీడియోలో ఉంది.





### ఎలా కనిపెట్టామంటే?

పైన వీడియోలో ఎలాంటి వాస్తవం లేదు. ఈ పారిశ్రామిక వేత్తలు అలాంటి ఆటోమేటెడ్ యాప్ ఏదీ రూపొందించలేదు. ఈ వీడియోను ఏఐ ఉపయోగించి రూపొందించారు. వీడియోను మేం జాగ్రత్తగా పరిశీలించినప్పుడు ఆడియో, వీడియోలో లాగ్స్ గమనించాం. యాంకర్.. ఈ ప్రముఖుల పేర్లను కొన్ని సార్లు తప్పుగా చెప్పడం కూడా గమనించొచ్చు. వీడియోలో లిప్ సింక్ కూడా సరిగా లేదు.వీడియోను రివర్స్ ఇమేజ్ సెర్చ్ చేసినప్పుడు పూర్తి వివరాలు తెలిశాయి. 2020 మే నెలలో ఆండ్రియాస్ వాన్ డి లార్ అనే యూట్యూబ్ ఛానెల్ ప్రచురించిన ఇంటర్వ్యూ నుంచి నారాయణ మూర్తి క్లిప్ తీసుకున్నట్లు కనిపెట్టాం. మూర్తి దుస్తులు, వీడియో బ్యాక్ గ్రౌండ్ కూడా వైరల్ వీడియోతో సరిపోలింది.ఇక ముకేశ్ అంబానీని చూయించిన కీ ఫ్రేములు కూడా 2020 డిసెంబర్‌లో ట్విట్టర్‌లో పోస్ట్ చేసిన వీడియోలో అదే విజువల్స్ ఉన్నాయి. ఈ ట్వీట్‌ను %చీఱు% ఎక్స్‌లో ప్రచురించింది. దీనిని కూడా గూగుల్ రివర్స్ ఇమేజ్ సెర్చ్ ఉపయోగించి తెలుసుకున్నాం.వీడియో డీప్‌ఫేక్ కాదా అని విశ్లేషించేందుకు తెలుగు పోస్ట్ టీమ్ డీప్‌ఫేక్స్ అనాలిసిస్ యూనిట్ ఆఫ్ మిస్ ఇన్ఫర్మేషన్ కాంబ్ట్ అలయన్స్‌ను సంప్రదించింది. ఇది కూడా వైరల్ వీడియో ఏఐ రూపొందించినదని ధ్రువీకరించింది.హైవ్ మోడరేషన్ ఏఐ టూల్ ఉపయోగించినప్పుడు .. మొదటి 30 సెకన్ల వీడియో %చీశీ-ూ×% అని తెలిసింది. కానీ మిగతాది మాత్రం ఏఐతోనే మార్చినట్లు కనుగొన్నాం. ఎక్కువగా నీలేకని విజువల్స్‌లో ఆయన ఫ్రేమ్స్ చివరి వరకు జూమ్ చేసినప్పుడు ఏఐ అని తేలింది.ఇన్విడ్ వెరిఫై టూల్‌లో భాగమైన హియా వాయిస్ డిటెక్షన్ టూల్ ఉపయోగించి కూడా ఆడియో తనిఖీ చేశాం. %ఎఱఖు% ను ఉపయోగించగా వాయిస్‌లు ఏఐ ద్వారా రూపొందించినట్లు కనుగొన్నాం. ట్రూమీడియా ఆడియో, విజువల్ డిటెక్టర్లు, ఏఐ ద్వారా ఆడియోను మార్చినట్లు కనుగొంది.

### తీర్పు ఇదే..

కాబట్టి పారిశ్రామిక దిగ్గజాలంతా కలిసి నెలకు 3 మిలియన్ల వరకు ఆదాయం పొందేలా యాప్ రూపొందించినట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో నిజం కాదు. దీనిని ఏఐ ద్వారానే సృష్టించారు. కాబట్టి.. వైరల్ అవుతున్న వాదనలో ఎలాంటి నిజం లేదు.



## తగ్గిన ధరలకు బ్రేక్.. మళ్లీ పుంజుకున్న బంగారం, వెండి ధరలు

బంగారం, వెండి ప్రియులకు బ్యాడ్ న్యూస్. ఎందుకంటే గత రెండు రోజులుగా తగ్గిన వీటి ధరలకు బ్రేక్ పడింది. బలమైన గ్లోబల్ ట్రెండ్, స్థానిక నగల వ్యాపారుల డిమాండ్ సహా పలు అంశాల నేపథ్యంలో బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు తిరిగి ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం దేశ రాజధానిలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర రూ. 290 పెరిగి రూ.77,680కి చేరుకుంది. గత రెండు ట్రేడింగ్ సెషన్లలో బంగారం ధర రెండు వేలకుపైగా తగ్గడం విశేషం.

**ఇవే ధరలు**

ఇదే సమయంలో నేడు (నవంబర్ 28న) ఉదయం 6.25 గంటల నాటికి హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 77,520కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 71,060కి చేరింది. ఇక ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 77,680కి చేరుకోగా, 22 క్యారెట్ల పుత్తడి ధర 10 గ్రాములకు రూ. 71,210 స్థాయికి చేరుకుంది. మరోవైపు వెండి రేటు కూడా కిలోకు 200 రూపాయలకుపైగా పెరిగింది. ఈ నేపథ్యంలో దేశంలోని ప్రధాన ప్రాంతాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool |
Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com